ప్రభాత **జయభేరి**
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 141
పేజీలు : 4
వెల : 4

మల్కాజిగిరి
ఆదివారం, 10-12-2023



జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV జయభేరి


## జయభేరి అక్షర తూటా



స్పీకర్ గా కూర్చున్న వాళ్లకి గౌరవం ఇవ్వాలనే
సాంప్రదాయం పోయిందట..

వాడు ఫలానా కులం వాడు ఫలానా మతం వాడు
అంటూ ఇవ్వాల తొలిరోజు శాసనసభకు
దుమ్మా కొట్టిన బిజెపి నేతలను ఏమనాలి...

తొలిరోజు సభకు దూరంగా ఉన్నవాళ్లు రేపు ప్రతిపక్షంలో
కూర్చుని ఎలా ప్రజా రంజక పాలను కొనసాగించేలా చేస్తారు..
అనేక సందేహాలు ఉత్పన్నమవుతున్నాయి
తెలంగాణ జనాలకి..

ఏం చేయాలి రా దేవుడా...
ఇంకా కులమత విద్వేషాల!?

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

# ఇప్పటి దాక ఒక లెక్క... ఇప్పుడు మరో లెక్క..

# రేవంత్ రెడ్డి మొదలెట్టేశారు



విద్యుత్ శాఖ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖకు ఎన్ని అప్పులు ఉన్నాయి? ఎక్కడెక్కడ ఎంత మేర రుణాలు తీసుకొచ్చారు? డిస్కం లు ఏ స్థాయిలో అప్పుల్లో కూరుకుపోయాయి? గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు ఎటువంటివి? అనే విషయాల మీద రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అయితే గతంలో విద్యుత్ శాఖ సీఎండీ గా పనిచేసిన దేవులపల్లి ప్రభాకర్ రావు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు.

2 లో



## 'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్

... 3 లో



## మహాలక్ష్మి.. ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

**జయభేరి, హైదరాబాద్ డిసెంబర్ 9 :**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళల కు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే మరో పథకాన్ని సీఎం శనివారం అసెంబ్లీ వేదికగా ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ను సీఎం ఆవిష్కరించారు. ఆరోగ్య శ్రీ లోగో, పోస్టర్ను కూడా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం తరపున బాక్సర్ నిఖత్ జరీన్కు రూ. 2 కోట్ల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి, ఆర్టీసీ ఎండీ సజ్జనార్తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణ నుంచి ట్యాంక్బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.

## ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్రజామోదం నేతగా ప్రధాని మోదీ



**జయభేరి, న్యూ ఢిల్లీ, డిసెంబర్ 9**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా నిలిచారు. దేశంలో మోదీ నాయకత్వాన్ని 76 శాతం మంది ప్రజలు సమర్థిస్తుండగా.. 18 శాతం మంది మాత్రమే వ్యతిరేకిస్తున్నట్లు ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.యుఎస్కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ నిర్వహించిన ఈ సర్వేలో.. భారతదేశంలో 76 శాతం మంది ప్రజలు ప్రధాని

మిగతా 2 లో



## సభ్యుల తీరు చూస్తే...

2 లో

## బీఆర్ఎల్పీ నేతగా కేసీఆర్

### సభకు హాజరు కాని కేటీఆర్



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 9**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు మొదలయ్యాయి. సభ్యులంతా ప్రొటెం స్పీకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ఒవైసీ ఉండటంతో.. ఆయన ఆధ్వర్యంలో తాము ప్రమాణ స్వీకారం చేయబోమని బీజేపీ నేతలు సభకు గైర్హాజరయ్యారు. ఇక బీఆర్ఎస్ కి సంబంధించి కేసీఆర్, కేటీఆర్ కూడా తొలిరోజు సభకు గైర్హాజరయ్యారు. అనారోగ్య పరిస్థితుల వల్ల కేసీఆర్ ఈరోజు సభకు రాలేదు. అయితే

మిగతా 2 లో



## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులకు బాధ్యతలు

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 9,**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంగా రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్కతో పాటు 10మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులకు శాఖల కేటాయింపు విషయంపై శుక్రవారం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో శాఖల కేటాయింపు పై స్పష్టత రావడంతో మంత్రులకు శాఖలను కేటాయించారు.తెలంగాణలో ప్రమాణ స్వీకారం చేసిన 11మంది మంత్రులకు శాఖలు కేటాయించారు. మంత్రులకు శాఖ కేటాయింపు అంశంలో అధిష్టానంతో అర్ధరాత్రి వరకూ ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో చర్చలు జరిపారు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్లతో వరుసగా సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను కూడా కేటాయించారు. ఉత్తమ్ కుమార్రెడ్డికి నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్రెడ్డికి రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించారు. దుద్దిళ్ల శ్రీధర్బాబుకు ఐటీ, ఇండస్ట్రీస్, అసెంబ్లీ వ్యవహారాలు శాఖ, తుమ్మల నాగేశ్వరరావుకు వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, చేనేత శాఖలు, జూపల్లి కృష్ణారావుకు ఎక్సైజ్, టూరిజం, కల్చర్ అండ్ ఆర్కియాలజీ శాఖలు, దామోదర రాజనర్సింహకు వైద్య, ఆరోగ్యశాఖ కేటాయించారు. అలాగే.. పొంగులేటి శ్రీనివాస్రెడ్డికి రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారా శాఖ ఇచ్చారు. పొన్నం ప్రభాకర్కు రవాణా, బీసీ సంక్షేమ శాఖ, సీతక్కకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఇచ్చారు. కొండాసురేఖకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ ఇచ్చారు. కీలకమైన హోంశాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్, సాధారణ


మిగతా 2 లో

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు స్వాగతం



**జయభేరి, విజయవాడ :**

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర పర్యటన సందర్భంగా రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత, రాష్ట్రశ్ ప్రభుత్వం తరపున ఆత్మీయ స్వాగతం పలికారు. గన్నవరం విజయవాడ విమానాశ్రయంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కు పుష్ప గుచ్చం ఇచ్చి సాదర స్వాగతం పలికారు. తరువాత కేంద్ర మంత్రి విజయవాడ రాయనపాడులో వికసిత్ సంకల్ప యాత్రను ప్రారంభించారు.



## వాకర్ సాయంతో

4 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## మంత్రులకు బాధ్యతలు

పరిపాలనతోపాటు కేటాయింపులు జరపని అన్ని శాఖలు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దగ్గరే ఉన్నాయి.

**భట్టి విక్రమార్కకు...** తొలిసారిగా మంత్రి పదవి దక్కింది. 2009లో తొలిసారిగా మధిర నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014, 2018 ఎన్నికల్లోనూ మధిర నుంచి గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఇప్పుడు 2023లోనూ మధిర ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2009 నుంచి 2011 వరకు చీఫ్ విప్గా పనిచేశారు భట్టి విక్రమార్క. 2011 నుంచి 2014 వరకు డిప్యూటీ స్పీకర్గా వ్యవహరించారు. 2018 నుంచి తెలంగాణ అసెంబ్లీలో సీఎల్పీ నేతగా పనిచేశారు. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో డిప్యూటీ సీఎంతోపాటు తొలిసారి మంత్రి పదవి చేపట్టారు. ఆర్థిక శాఖతోపాటు విద్యుత్ శాఖను భట్టికి కేటాయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఆర్థిక శాఖ మంత్రిగా హరీష్రావు ఉండగా.. విద్యుత్ శాఖ మంత్రిగా జగదీష్రెడ్డి పనిచేశారు. 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వంలో కడియం శ్రీహరి, మహమద్ అలీ డిప్యూటీ సీఎంగా ఉన్నారు.

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి...** 2004లో సీఎం వైఎస్ రాజశేఖర్ హయాంలో తొలిసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2009లో వైఎస్ఆర్ మరణం తర్వాత సీఎం అయిన రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్రెడ్డి మంత్రివర్గంలోనూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పని చేశారు. తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో 2011లో ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు రేవంత్రెడ్డి కేబినెట్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖను కేటాయించారు. 2014 టీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు పనిచేశారు. 2018 బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లుభవనాల శాఖ మంత్రిగా వేముల ప్రశాంత్రెడ్డి ఉండగా...రెండు కేబినెట్లలోనూ సినిమాటోగ్రఫీ మంత్రిగా తలసాని శ్రీనివాస యాదవ్ పనిచేశారు.

**ఉత్తమ్ కుమార్రెడ్డి...** ఉమ్మడి ఏపీలో కిరణ్కుమార్రెడ్డి కేబినెట్లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్రెడ్డి కేబినెట్లో నీటి పారుదల, పౌరసరఫరాల శాఖను ఉత్తమ్కు కేటాయించారు. 2014, 2018లో కేసీఆర్ కేబినెట్లో నీటి పారుదల శాఖ మంత్రి హరీష్రావు పని చేశారు. 2014లో పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఈటల ఉన్నారు. 2018లో సింగిరెడ్డి నిరంజన్రెడ్డి పౌరసరఫరాల శాఖ బాధ్యతలు చూసుకున్నారు.

**తుమ్మల నాగేశ్వరరావు...** ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ కేబినెట్లో మంత్రిగా పనిచేశారు. ఉమ్మడి ఏపీలో చిన్ననీటి పారుదల శాఖ, ప్రొహిబిషన్, భారీ, మధ్యతరహా నీటి పారుదలశాఖ, ఎక్సైజ్, ఆర్అండ్బీ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో కేసీఆర్ కేబినెట్లో ఆర్అండ్బీ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్రెడ్డి కేబినెట్లో... వ్యవసాయ, మార్కెటింగ్, కోఆపరేషన్, చేనేత శాఖలను తుమ్మలకు కేటాయించారు. 2014లో వ్యవసాయ సహకార శాఖ మంత్రిగా పోచారం శ్రీనివాస్రెడ్డి, 2018లో వ్యవసాయ సహకార శాఖ మంత్రిగా సింగిరెడ్డి నిరంజన్రెడ్డి పనిచేశారు. 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తుమ్మల నాగేశ్వరరావు ఎన్టీఆర్ కేబినెట్లో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. 1995లో మరోసారి చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. 1996లో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా చేశారు. 1999లో ఎక్సైజ్ శాఖ మంత్రి అయ్యారు. 2001లో రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్క్ చేశారు. జూపల్లి కృష్ణారావు.. 2009 నుంచి వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య కేబినెట్లలో ఆహార, పౌరసరఫరాలు, తూనికలు- కొలతలు, వినిమయ వ్యవహారాల శాఖల మంత్రిగా, ఆ తర్వాత నల్లారి కిరణ్కుమార్రెడ్డి కేబినెట్లో దేవాదాయ, ధర్మాదాయ, వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో కేసీఆర్ కేబినెట్లో ముందు ఐటీ, పరిశ్రమలు... ఆ తర్వాత పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్రెడ్డి కేబినెట్లో... ఎక్సైజ్, టూరిజం, కల్చర్ అండ్ ఆర్కియాలజీ శాఖలు కేటాయించారు. 2014లో ఎక్సైజ్ శాఖ మంత్రిగా టి. పద్మారావు ఉన్నారు. పర్యటక, సాంస్కృతిక శాఖ మంత్రిగా అజ్మీరా చందూలాల్ పనిచేశారు. 2018లో ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రిగా వి.శ్రీనివాస్గౌడ్ ఉన్నారు.

**దుద్దిళ్ల శ్రీధర్బాబు...** 2009 నుంచి 2014లో వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య, కిరణ్కుమార్రెడ్డి కేబినెట్లలో ఉన్నత విద్యా శాఖ, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖల మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రేవంత్రెడ్డి కేబినెట్లో... ఐటీ, ఇండస్ట్రీస్, అసెంబ్లీ వ్యవహారాల మంత్రిత్వ శాఖను కేటాయించారు. 2014 నుంచి 2023 వరకు ఐటీ, ఇండస్ట్రీస్ మినిస్టర్గా కేటీఆర్ ఉన్నారు. 2014లో అసెంబ్లీ వ్యవహారాల మంత్రిగా హరీష్రావు పనిచేశారు. దామోదర్ రాజనర్సింహ... 2006లో వైఎస్ రాజశేఖర్రెడ్డి కేబినెట్లో విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రోశయ్య కేబినెట్లోనూ పనిచేశారు. 2010 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు రేవంత్రెడ్డి కేబినెట్లో... వైద్య, ఆరోగ్యశాఖ కేటాయించారు. 2014లో చర్లకోల లక్ష్మారెడ్డికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేశారు. 2018లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఈటల పనిచేశారు. ఈటల బీఆర్ఎస్ను వీడటంతో... ఆ శాఖను హరీష్రావుకు అప్పగించారు.

**పొన్నం ప్రభాకర్...** 2009 లోక్సభ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా గెలిచిన పొన్నం... హుస్నాబాద్ నుంచి తొలిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్యేగా గెలిచిన తొలిసారే.. మంత్రి పదవిని దక్కించుకున్నారు. రేవంత్రెడ్డి కేబినెట్లో రవాణా, బీసీ సంక్షేమ శాఖను కేటాయించారు. 2014లో రవాణా శాఖ మంత్రి మహేందర్రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా తలసాని శ్రీనివాసయాదవ్ పనిచేశారు. 2018లో బీసీ సంక్షేమ మంత్రిగా గంగులకమలాకర్, రవాణా శాఖ మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ ఉన్నారు.

**పొంగులేటి శ్రీనివాస్రెడ్డి...** కూడా తొలిసారి మంత్రిపదవి చేపట్టారు. 2014 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ తరపున ఖమ్మం ఎంపీగా గెలిచిన పొంగులేని... 2023 ఎన్నికల్లో పాలేరు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. రేవంరెడ్డి కేబినెట్లో పొంగులేటికి... రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారా శాఖ ఇచ్చారు. 2014లో రెవెన్యూ శాఖ మంత్రిగా మహమద్ అలీ, గృహనిర్మాణ శాఖ మంత్రిగా అల్లోల ఇంద్రకరణ్రెడ్డిగా ఉన్నారు. 2018లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా వేముల ప్రశాంత్రెడ్డి ఉన్నారు.

**కొండా సురేఖ...** 2009 వైఎస్ రాజశేఖరరెడ్డి కేబినెట్లో శిశు మహిళా సంక్షేమ అభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు... రేవంత్రెడ్డి కేబినెట్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ ఇచ్చారు. 2014లో.. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా జోగురామన్న, దేవాదాయ శాఖ మంత్రిగా అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పనిచేశారు. 2018లో ఇంద్రకరణ్ రెడ్డి... అటవీ, పర్యావరణ. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నారు.

**ధనసరి అనసూయ అలియాస్ సీతక్క...** తొలిసారి మంత్రి పదవి చేపట్టారు. రేవంత్రెడ్డి కేబినెట్లో సీతక్కకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఇచ్చారు. 2104లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా జూపల్లి కృష్ణారావు వ్యవహరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. 2018లో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఎర్రబెల్లి దయాకరరావు ఉన్నారు.

## బీఆర్ఎల్పీ నేతగా కేసీఆర్

ఆయన్ను బీఆర్ఎస్ నేతలంతా శాసన సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. కేసీఆర్ అనారోగ్యం వల్ల ఈరోజు కేటీఆర్ కూడా సభకు హాజరు కాలేదు. ప్రమాణ స్వీకారానికి తనకు మరో రోజు సమయం ఇవ్వాలని శాసనసభ సెక్రటరీని కేటీఆర్ కోరారు. ఇక బీజేపీ నేతలు కూడా రెగ్యులర్ స్పీకర్ వచ్చిన తర్వాతే తమ ప్రమాణాలు ఉంటాయని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ఎల్పీ నేతగా కేసీఆర్ ని ఎన్నుకున్న అనంతరం ఎమ్మెల్యేలు అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. అమరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. జై తెలంగాణ అంటూ అక్కడినుంచి శాసన సభకు చేరుకున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ ను ఎన్నికున్నట్లుగా తీర్మానం కాపీని స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శికి అందించారు. బీఆర్ఎస్ఎల్పీ నేతగా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు కాకుండా మరో వ్యక్తి ఉంటారని ఇటీవల ఊహాగానాలు చెలరేగాయి. కేసీఆర్ అసెంబ్లీకి రారని, ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి, జాతీయ రాజకీయాల్లో బిజీ అవుతారని కూడా అనుకున్నారు. కానీ ఇప్పటికిప్పుడు అలాంటి ఆలోచన కేసీఆర్ కి లేదని తేలిపోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ నే లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నుకున్నారు. అంటే మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెడతారనే విషయం ఖాయమైంది. ఇక అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పోరు మొదలయ్యేలా కనపడుతోంది. కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు, గత ప్రభుత్వ వైఫల్యాలపై చేస్తున్న వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య మరింత మంట పెట్టేలా ఉన్నాయి. ఇప్పటికే విద్యుత్ శాఖ విషయంలో గతప్రభుత్వం మోపిన భారంపై కాంగ్రెస్ నుంచి విమర్శలు వినపడుతున్నాయి. వీటికి ధీటుగా బీఆర్ఎస్ బదులిచ్చే అవకాశముంది. ఇక ఆరు గ్యారెంటీలపై కూడా కాంగ్రెస్ ని బీఆర్ఎస్ వెంటపడే అవకాశం కూడా స్పష్టంగా కనపడుతోంది. మొత్తమ్మీద ఈరోజు మొదలైన అసెంబ్లీ సమావేశాలు.. ఎంత ఆసక్తిగా సాగుతాయో చూడాలి. బీఆర్ఎస్ నుంచి ఈసారి అసెంబ్లీకి పోటీ చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు విజయం సాధించారు. ఈరోజు అసెంబ్లీకి వచ్చేముందు ముగ్గురు ఎమ్మెల్సీలు శాసన మండలికి వెళ్లి తమ రాజీనామాలను సమర్పించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి , కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామాలకు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదించారు. ఆ తర్వాత వారు అసెంబ్లీకి వెళ్లారు.

# రేవంత్ మొదలెట్టేశారు

## ఇప్పటి దాక ఒక లెక్క.. ఇప్పుడు మరో లెక్క



✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 9:

తెలంగాణ ఇచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అంతేకాకుండా ఆయన క్యాబినెట్ లోని మంత్రులతో కూడా ప్రమాణస్వీకారం చేయించారు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తుండగానే ముఖ్యమంత్రి నివాసం ప్రగతి భవన్ ఎదుట నిర్మించిన ఇనుప బారి కేడ్లు నేలమట్టమయ్యాయి. అంతేకాదు ఆరు గ్యారంటీ లపై రేవంత్ రెడ్డి తొలి సంతకం పెట్టారు. 9వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ప్రకటించారు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని సూచించారు. అనంతరం విద్యుత్ శాఖ పనితీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖకు ఎన్ని అప్పులు ఉన్నాయి? ఎక్కడెక్కడ ఎంత మేర రుణాలు తీసుకొచ్చారు? డిస్కం లు ఏ స్థాయిలో అప్పుల్లో కూరుకుపోయాయి? గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు ఎటువంటివి? అనే విషయాల మీద రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. అయితే గతంలో విద్యుత్ శాఖ సీఎండీ గా పనిచేసిన దేవులపల్లి ప్రభాకర్ రావు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తన పదవికి రాజీనామా చేశారు. అయితే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి అన్ని ప్రభాకర్ రావు హయాంలోనే జరిగేవి కాబట్టి ఆయన రాజీనామాను ఆమోదించవద్దని ప్రభుత్వ కార్యదర్శిని రేవంత్ రెడ్డి ఆదేశించారు. విద్యుత్ శాఖకు ప్రస్తుతం 85 వేల కోట్ల దాకా అప్పు ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి మొన్నటిదాకా ప్రభుత్వం విద్యుత్ శాఖ చెల్లించాల్సిన బకాయిలను దాచిపెట్టింది. విద్యుత్ డిస్కం లకు ఉన్న ఆస్తుల కంటే అప్పుడే ఎక్కువ ఉన్నాయని విషయాన్ని ప్రభుత్వం బయటకు రాకుండా జాగ్రత్త పడింది. కాగ్ ఈ విషయాన్ని బయట పెట్టడంతో గత ప్రభుత్వం పదేపదే గొప్పగా చెప్పుకున్న 24 గంటల విద్యుత్ వెనుక చాలా చీకటి కోణం ఉందని తెలుస్తోంది. అయితే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే విద్యుత్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం సృష్టించేందుకు భారత రాష్ట్ర సమితి అసలు విషయాలు దాచిపెట్టిందని రేవంత్ రెడ్డి విద్యుత్ శాఖ పై సమీక్ష సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభాకర్ రావు సమక్షంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోలుకు సంబంధించి శుక్రవారం సెక్రటేరియట్ లో సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకున్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఏసీబీ అధికారులకు రాపోలు భాస్కర్ అనే న్యాయవాది ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగిందని, ఇందుకు గత ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు, కెసిఆర్ కుమార్తె కవిత, మెఘా కంపెనీ ఎండి కృష్ణారెడ్డి పై ఆయన ఫిర్యాదు చేశారు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోనే ఇదంతా జరిగిందని.. ఆయనపై కూడా కేసు నమోదు చేయాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

తప్పుడు అంచనాలతో వేల కోట్లు దారి మళ్ళించారని, తాగు, సాగునీటి ప్రాజెక్టుల పేరుతో ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. కేసు నమోదు చేసి విచారణ జరపాలని న్యాయవాదిని రాపోలు భాస్కర్ కోరారు. కాగా రాపోలు భాస్కర్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అందులో విషయాలు ఆధారంగా కేసు నమోదు చేసేందుకు ఏసీబీ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక నిన్నటిదాకా ఆర్మూర్ ఎమ్మెల్యేగా కొనసాగిన జీవన్ రెడ్డి పై కూడా ప్రభుత్వం ఉచ్చు బిగిస్తోంది. ఆర్మూర్లో ఆర్టీసీ స్థలాన్ని కొన్ని సంవత్సరాలకు జీవన్ రెడ్డి లీజుకు తీసుకున్నారు. అందులో బహుళ అంతస్తులు నిర్మించారు. వాటిని వివిధ కార్పొరేట్ సంస్థలకు కిరాయికి ఇచ్చారు. అయితే ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిలు మాత్రం చెల్లించడం లేదు. విద్యుత్ శాఖకు కూడా బకాయిలు చెల్లించడం లేదు. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆర్టీసీ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. బకాయిలు చెల్లించని పక్షంలో షాపింగ్ కాంప్లెక్స్ కు తాళం వేస్తామని ఆర్టీసీ అధికారులు హెచ్చరించారు. కరెంటు బిల్లులు చెల్లించని నేపథ్యంలో విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తున్నామని అధికారులు ప్రకటించారు. మొత్తానికి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై ప్రధానంగా దృష్టి సారించారు. భారత రాష్ట్ర సమితికి షాక్ ల మీద షాక్ లు ఇస్తున్నారు.

## ఉప్పల్ బస్ డిపో వద్ద మహిళల ఉచిత బస్సుసౌకర్యం పథకం ప్రారంభం

- టీ పిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్
- కార్యక్రమంలో పాల్గొన్న వంగేటి ప్రభాకర్ రెడ్డి, తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి
- మహిళలకు ఉచిత బస్ కార్యక్రమంలో పాల్గొన్న కొత్త దుర్గమ్మ, పులకండ్ల హేమలత, శ్రీలత, శేరి సవితారెడ్డి




✍ జయభేరి, మేడిపల్లి :

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలలో భాగంగా రెండు పథకాలు అయిన మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచితబస్సుసౌకర్యం, ఆరోగ్యశ్రీ కార్డ్ దారులకు 10 లక్షల వరకు వైద్య సదుపాయం శనివారం నుండి కల్పించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్గం ఆమోదంతో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తంచేస్తున్నారు. ఉప్పల్ డిపోలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు కార్యకమంలో భాగంగా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్ బస్ డిపో ముందు శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ రెండు లక్షల నుండి పది లక్షలు పెంపును ముఖ్యమంత్రి శనివారం ప్రారంభించడంతో ఉచిత బస్సు సౌకర్యాన్ని టీపీసిసి ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ఆరు గ్యారంటీలలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షల రూపాయలకు పెంపు పథకాన్నిశనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు హామీలను అమలు చేయడం తెలంగాణ ప్రజలకు సంతోషకరమైన రోజు అన్నారు.



### నియంత పాలనకు చరమగీతం ప్రజాపాలనకు ఆమోదం

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి రాష్ట్రంలో నియంత కుటుంబపాలన సాగిందని, ఇక నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీఉందని నిరూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ, గుర్రాల రమావెంకటేష్ యాదవ్, పులకండ్ల హేమలత జంగారెడ్డి, రాష్ట్ర నాయకులు రాపోలు రాములు, మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ప్రదాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, శేరి సవితా రెడ్డి, నాయకులు తోటకూర చందర్ యాదవ్, తోటకూర రవీందర్ యాదవ్, దానగళ్ల యాదగిరి, పులకండ్ల జంగారెడ్డి, దర్గా సుధాకర్ రెడ్డి, మణిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## ప్రపంచంలోకెల్లా.. మోదీ

మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. 18 శాతం మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మరో ఆరు శాతం మంది ఎటువంటి అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఇక మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రేడర్ ఉన్నారు. ఆయన నాయకత్వాన్ని మెక్సికో ప్రజలు 66 శాతం మంది ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. ఆండ్రెస్ తర్వాత స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ అలైన్ బెర్సెట్ మూడో స్థానంలో నిలిచారు. ఆయన నాయకత్వాన్ని 58 శాతం ప్రజలు కోరుకుంటుండగా.. 28 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. ఈ సర్వేలో బ్రెజిల్కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. ఇటలీ మాజీ ప్రధాని జార్జియా మెలోనీ ఈ సర్వేలో ఆరో స్థానంలో నిలిచారు. 41 శాతం మంది ఇటలీ వాసులు ఆమె నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. బెల్జియంకు చెందిన అలెగ్జాండర్ డి క్రూ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇద్దరూ 37 శాతం ప్రజామోదంతో 7, 8 స్థానాల్లో నిలిచారు. ఈ సర్వేలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు 31 శాతం, బ్రిటన్ ప్రధాని రిషి సునక్కి 25 శాతం, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్కు కేవలం 24 శాతం మాత్రమే ఆమోదం లభించింది.

## రెండు గ్యారంటీలు పూర్తి

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 9

తెలంగాణ చరిత్రలో రేవంత్రెడ్డి సర్కార్ చరిత్ర సృష్టించింది. ఆర్టీసీ బస్సుల్లో ఆడవారికి ఉచిత ప్రయాణం కల్పించింది కాంగ్రెస్ సర్కార్. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని, అలాగే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే మరో పథకాన్ని సీఎం ప్రారంభించారు.తెలంగాణ చరిత్రలో రేవంత్రెడ్డి సర్కార్ చరిత్ర సృష్టించింది. ఆర్టీసీ బస్సుల్లో ఆడవారికి ఉచిత ప్రయాణం కల్పించింది కాంగ్రెస్ సర్కార్. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని, అలాగే ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే మరో పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఇక వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల ఆర్థిక సాయాన్ని రేవంత్ అందించారు. తెలంగాణ అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే, అసెంబ్లీ ప్రాంగణంలో కొత్త పథకాలకు శ్రీకారం చుట్టారు సీఎం రేవంత్.

## కబ్జాకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు

- అద్రాస్ పల్లి భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు
- భూములపై కీసర ఆర్డీవో రాజేశ్ కుమార్ కు బాధ్యతలు అప్పగింత



✍ జయభేరి, డిసెంబర్ 9 :

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని కీసర రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న అద్రాస్ పల్లి భూముల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదని ఈ విషయంలో సంబంధిత ఆర్డీవో రాజేశ్ కుమార్ నేతృత్వంలో భూములకు సంబంధించి అందరికీ న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం అద్రాస్ పల్లి భూములపై ప్రత్యేక అధికారిగా కీసర ఆర్డీవో రాజేశ్ కుమార్ కు బాధ్యతలు అప్పగించి పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని తనకు అందచేయాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములకు సంబంధించి స్థానికులెవరూ ఆందోళన చెందరాదని తెలిపారు. అద్రాస్ పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 235లో ఉన్న పదిహేను ఎకరాల ప్రభుత్వ భూమిని ఎవరూ ఆక్రమించకుండా అవసరమైన చర్యలు చేపట్టామని అందుకు ప్రత్యేకంగా కీసర ఆర్డీవో రాజేశ్ కుమార్ కు బాధ్యతలు అప్పగించినట్లు వివరించారు. ఈ భూములను సర్వే చేయించడం కూడా జరుగుతుందని... కబ్జాకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

✍ జయభేరి, డిసెంబర్ 9 :

సోనియా గాంధీ జన్మదిన వేడుకలను లాల్ గడి మలక్ పేట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు .బండ సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. అనంతరం పార్టీ ఘనవిజయం సాధించినందుకు గాను బాణాసంచ పేల్చి సంతోషాన్ని పంచుకున్నారు.బండ సతీష్ మాట్లాడుతూ మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల రాష్ట్ర మహిళా లోకం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో తలారి సాయిబాబు, బి. బాబు, దాసరి వెంకటేష్, అర్జున్ ఇంయేత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణం చేయడానికి

# సభ్యుల తీరు చూస్తే...



**తాజాగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం శాసనసభలో అట్టహాసంగా సాగింది వారి ప్రమాణ కార్యక్రమాన్ని తిలకించిన వారికి కొద్ది మందికి నవ్వు కూడా తెప్పించింది అదేంటో జయభేరి కౌంటర్ విత్ కడారి శ్రీనివాసులు విశ్లేషణ తెలుసుకుందాం ఒకసారి చదవండి..**

**జయభేరి, హైదరాబాద్ :**

నిజానికి తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా అవకాశం దక్కింది అంటే ఆయా రాజకీయ పార్టీల ప్రభావం ప్రజల అభిమానం రెండు కలిపి ఎమ్మెల్యేగా తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతారు. నిజానికి ఎమ్మెల్యే అంటే అర్థం కూడా తెలియని వాళ్ళు మన ఎమ్మెల్యేలు చాలామంది ఉన్నారు అనుకోండి వారి పేర్లు ఎందుకు గాని... నిజానికి ఎమ్మెల్యేగా అవకాశం దక్కించుకున్న వాళ్ళు తొలి రోజున నిండు సభలో ప్రమాణ స్వీకారం చేయబోయే ముందు తడబాటును చూసి ప్రజలు నవ్వుకున్నారు... అసలే చదువుకున్న వల్లే ఎమ్మెల్యేగా ఉండాలి వారికి ఒక అర్హత ఉండాలి అని నవీన నాగరిక సమాజంలో అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్న ఈ తరుణంలో కనీసం ఎమ్మెల్యే ప్రమాణ పత్రాన్ని కూడా చదవడానికి వాళ్ళు ఎమ్మెల్యేల అంటూ ముక్కుని వదిలేసుకుంటున్నారు నేటిజన్లో!?

**ఒకరేమో సార్వభౌమాధికారాన్ని సరిగ్గా పలకరాన్ని వారైతే మరొకరు అను నేను శాసనఆసభ్యున్ని అంటూ తడబాటు ఇంకొకరికి బిత్తర పాటు... ఇలా అనుభవం ఉన్నవాళ్లు సైతం తడబాటు దేనికో అర్థం కాలేదు ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని చూస్తున్న ప్రేక్షకులందరికీ...**

రాజ్యాంగ ప్రకారంగా చదువు లేకపోయినా ఆయా నియోజకవర్గాల్లో రిజర్వేషన్ల ప్రకారం ఆయన ఎమ్మెల్యేలే ఇప్పుడు వారు చదువుకున్న చదువులు కూడా మరిచిపోయేంతగా టెన్షన్ పడుతున్నారు అంటే వారు ప్రజా పాలకులుగా ఎలా మసకగలుగుతారు!? అన్న సందేహాలు బాహాటంగానే వినిపిస్తున్నాయి... రాష్ట్రం సాధించుకున్న తర్వాత మూడవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం ఉపముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చూసిన జనాలు కాస్త సీరియస్ నెస్ ని దృష్టి సారించుకొని చూశారు ఆ తర్వాత మరికొంతమంది ఎమ్మెల్యేలు తెలుగు వచ్చిన ఇంగ్లీషులో కావాలని చదివినట్టు అనిపించింది... అయితే చాలావరకు ముఖ్యమంత్రిగా ఉన్నారు రేవంత్ రెడ్డి తెలుగులో చదివి అందరినీ ఆకట్టుకున్నారు...

**మరి కొంతమంది టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కనీసం ప్రమాణ పత్రం చదవనీకి కూడా రాలేదు అని అంటే వాళ్ల పరిపాలన ప్రజాసేవలో ఉంటుందా డబ్బు కూడగట్టుకునే పనిలో ఉంటుందా అనేది సందేహాలు నెటిజన్లకు చాలానే ఉత్పన్నమవుతున్నాయి... ఎమ్మెల్యే కావాలంటే కనీసం అర్హత రౌడీయిజం గుండాయిజం దాదాగిరి మర్డర్లు చేయాలి అనే అర్హతలు ఉంటాయి అనుకుంటున్నారు జనాలు.. ప్రజాసేవంటే రాజ్యాంగ ప్రకారంగా ప్రజల్లో ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ప్రజలకు చేదోడుగా సహాయాన్ని అందించేవారు కనుక లీడర్ అయితే వారు తమ ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని చూస్తారని కులాలవారీగా ఆయా నియోజకవర్గాలను ఏర్పాటు చేశారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్... కానీ నేడు జరుగుతున్న వాస్తవ పరిస్థితులు ఏంటి రాజకీయాల్లో ఎమ్మెల్యే కావాలి అంటే కనీసం దాదాగిరీ గుండాగిరి చేసి ఉండాలి లేదంటే డబ్బు బాగా గడించి వ్యాపారైన ఉండాలి...అదే చేతకాకపోతే కాంట్రాక్టర్ బాగా డబ్బులు సంపాదించిన వాడైనా ఉండాలి...**

ఇలాంటి అర్హతలు లేకపోతే ఎమ్మెల్యేగా రాణించడం చాలా కష్టం అందులో సదా బీద పేద ప్రజలు ఎమ్మెల్యేగా నిలబడడం అంటే కనీసం డిపాజిట్ కూడా రాని పరిస్థితి... ఇంతగా ప్రజాక్షేత్రంలో దాదాయిజం రౌడీయిజం చేసే వాళ్ళు ఎమ్మెల్యే అయిన తర్వాత స్పీకర్ ముందు ప్రమాణ పత్రాన్ని కూడా చదవ లేకుండా ఉండడాన్ని చూసి వీళ్ళు ప్రజాపాలకుల అని అనుకున్నారు జనాలు... ఇంకో వైపు తొలి రోజు సభకి దూరంగా ఉన్నారు బిజెపి నేతలు... ఎందుకంటే స్పీకర్గా అక్బరుద్దీన్ ఓవైసీ నియమించడం ససేమీరా నచ్చని భారతీయ జనతా పార్టీకి మరొకమారు ఇది మతతతో పార్టీ అని చెప్పకనే చెప్పినట్టుగా అర్థమైపోయింది ప్రజలకి...

**ఎవరైనా స్పీకర్ సీట్లో కూర్చుంటే వారిని గౌరవించే సాంప్రదాయం ఇప్పుడు కనిపించడం లేదు వాడు ఫలానా మతం వాడు ఫలానా కులం వాడు అని కులమత బేధాలను లెక్కించే పార్టీలు ఇంకా మనకు అవసరమా అని వాదనలు బలంగా వినబడుతున్నాయి..**

మొత్తానికి ఒకరేమో దుమ్మా కొడితే హాజరైన వారు అవకతవకలతో ఎమ్మెల్యే ప్రమాణ పత్రాన్ని చదువుతూ చూసేవారికి హాస్యాదస్పంగా ఉండేట్టుగా వాళ్ళ ప్రవర్తన తీరును నవ్వును తెప్పించారు...



...కడారి శ్రీనివాస్
సీనియర్ రాజకీయ విశ్లేషకులు
9848 962 799

---



## రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ హెల్త్ కేర్ కన్వీనర్ గా డా.హరిప్రియ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్ డిసెంబర్ 9**

;ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ హెల్త్ మరియు న్యూట్రిషన్ కన్వీనర్ గా డాక్టర్ హరిప్రియ రెడ్డి నూతనంగా నియమించారు. తన మీద నమ్మకంతో గత కొద్ది రోజుల నుండి రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ నిర్వహించిన కార్యక్రమాలలో నిరంతరంగా పాల్గొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న నందున తన మీద నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఆధునిక జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని మనం తీసుకునే ఆహారం ఎంత మోతాదులో ఉండాలి అది ఎంత పరిమాణంలో తీసుకోవాలో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉన్న వారికి అవగాహన కల్పిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

---

## శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా

**జయభేరి, హైదరాబాద్ డిసెంబర్ 9**

తెలంగాణ శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా పడ్డాయి. తొలి రోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం సభను 14వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు.అదే రోజున స్పీకర్ను ఎన్నుకోనున్నారు. ఆ మరుసటి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. తర్వాతి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు. ఆ తర్వాత సభ ఎన్ని రోజులు నిర్వహించాలనేది స్పీకర్ ఎన్నిక అనంతరం జరిగే బీఏసీలో నిర్ణయించనున్నారు.

---

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ

# సద్వినియోగం చేసుకోవాలి

**ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంపు .. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గౌతమ్**





**జయభేరి, డిసెంబర్ 9:-**

ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించిన కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం జిల్లాలోని శామీర్ పేట్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేయూత పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో రూ.5 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రస్తుతం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కార్పొరేట్ స్థాయి ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం జరుగుతుందని కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ పథకంకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కలెక్టర్ గౌతమ్ జెండా ఊపి ప్రారంభించి అదే బస్సు లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి ప్రయాణించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహిళలకు వయస్సుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్సపెర్సస్ బస్సుల్లో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. దీంతో పాటు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ అందించడం జరుగుతుందని.. ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసి బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని కలెక్టర్ గౌతమ్ అన్నారు. ప్రతి మహిళా ఆర్టీసి బస్సులో ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



---




## మహాలక్ష్మి పతకము విజయవంతం

- ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరం

**జయభేరి, మేడిపల్లి :**

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకం లోని భాగమైన మహాలక్ష్మి పతకమును అమలు చేయటం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ తెలంగాణలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించేవిదంగా ఏర్పాటు చేసిన ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మిగతా పతకాలను కూడా త్వరలోనే అమలు చేస్తుంది. ఈ మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవం కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, జనరల్ సెక్రటరీ పన్నాల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రునాయక్, జిల్లా నాయకులు రాపోల్ రాములు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు, మహిళా నాయకులు, యువజన నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.



---



## ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తాం

**జయభేరి, మేడిపల్లి :**

ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు, హాజరైన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నరసింహా రెడ్డి ఆద్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీ కి రుణపడి ఉంటామని ప్రజాసంక్షేమమే లక్ష్యం గా పని చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రధాన కార్యదర్శిలు, కార్పొరేటర్లు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, బీసీ సెల్ s.c సెల్, మైనారిటీ సెల్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---



## మూడు చింతలపల్లి మండల కేంద్రంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- ప్రజలు కోరుకునే మార్పు చూపిస్తాం... వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, డిసెంబర్ 9:**

మూడు చింతలపల్లి మండల కేంద్రంలో వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ప్రధాత సోనియా గాంధీ అని ఆమె జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్యారెంటీలలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచి పేదలకు వైద్య సేవలు అందిస్తుందని. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రజలు కోరుకునే మార్పు చూపిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, లక్ష్మాపూర్ ఉప సర్పంచ్ గ్రామ యూత్ అధ్యక్షుడు కటికల వైద్యనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత జయభేరి
jayabheridaily.com



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

జయభేరి, మేడ్చల్ :

గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో శ్రీమతి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ఆశలు నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీ అని కొనియాడారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఈరోజు తెలంగాణ ప్రభుత్వం మహిళలందరికీ ఉచిత ఆర్టీసీ ప్రయాణం, పది లక్షల వరకు ఆరోగ్య బీమా వర్తింపజేయడం పట్ల నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ బర్త్ డే కేక్ ని కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కావేరి శేఖర్, ఓబీసీ సెల్ గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ బట్టికాడి విజయ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరం సురేష్ రెడ్డి, దొడ్ల మోహన్ ముదిరాజ్, గడిల మధుసూదన్ రెడ్డి, శ్రీరంగవరం అర్జున్, యువజన కాంగ్రెస్ నాయకులు కావలి భాస్కర్, బండారి వెంకట్, అనిల్ ముదిరాజ్, బట్టి కాడి రాజేందర్, ఆనంద్ ముదిరాజ్, సన్ రాజ్ అఖిల్, బసవరాజు, హర్షవర్ధన్ ముదిరాజ్, ఎరుకల ప్రసాద్, ప్రసాద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సోనియాగాంధీ తోనే తెలంగాణ రాష్ట్రం సాకారం

జయభేరి, మేడ్చల్ :

కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సూతరిగుడాలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన సోనియా గాంధీకి రుణపడి ఉంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఆరోగ్యశ్రీ భీమా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూతరిగుడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల రాజు, నాయకులు వెంకటేష్, భాస్కర్, ఆనంద్, జైహింద్ కుమార్, నరేందర్, సాయికుమార్, హరిబాబు, మహేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ లో బాస్కెట్ బాల్ టోర్నీ ప్రారంభం

జయభేరి, మేడ్చల్ :

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవరెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్ ప్రిన్సిపాల్ డా॥ సరిత అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి కండ్లకోయలోని సన్ ఫ్లవర్ వేదిక్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అండర్ 14 బాస్కెట్ బాల్ టోర్నీని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం కలుగుతుందని విద్యార్థులు క్రీడా రంగంలో రాణించి మంచి గుర్తింపు పొందాలన్నారు. టోర్నీలో ఉమ్మడి జిల్లాలకు చెందిన బాలబాలికల జట్లు పాల్గొని పోటీలో ప్రత్యర్థి జట్లతో తలపడ్డాయి. రాష్ట్ర స్థాయి టోర్నీ నిర్వహణకు సహకారం అందించిన పాఠశాలను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వినోద్, మాజీ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, కన్వినర్లు రమణ, ఫారూక్, రాహుల్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

- గుండ్లపోచంపల్లి ఘనంగా సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు



జయభేరి, మేడ్చల్ :

సోనియా గాంధీ నిర్ణయంతోనే తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కల నెరవేరిందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ అన్నారు. శనివారం సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకుని గుండ్లపోచంపల్లిలో వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల భీమా ను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటిలను వంద రోజులలోనే ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తూ రాష్టాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భేరి ఈశ్వర్, నాయకులు గడిలా కృష్ణారెడ్డి, దొడ్ల నాగరాజు, మలిగే కిషన్, సుంకరి కృష్ణ, మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, వినోద్, నందు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ప్రజా సంక్షేమ పాలన మొదలైంది

- మేడ్చల్ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకానికి శ్రీకారం..
- పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్




జయభేరి, మేడ్చల్ :

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శనివారం నాడు మేడ్చల్ అర్టీసీ డిపో వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలోని ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంచిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని ఆరు గ్యారంటీలలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సర్వీసుతో పాటు ఆరోగ్య శ్రీ పరిమితి పది లక్షల రూపాయలకు పెంపు పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు హామీలను ఆమలు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి రాష్ట్రంలో నియంత పాలన సాగిందని ఇక నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మొదలైందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ఆమలు చేసి ప్రజల కాంగ్రెస్ పార్టీ ప్రజా పక్షాన ఉందని నిరూపిస్తామని వజ్రేష్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు, మండల్ మున్సిపల్, అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బీసీ సెల్, మైనారిటీ సెల్, సేవ దళ్, ఎస్సి సెల్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జోనల్ క్రికెట్ను పునరుద్ధరించాం



- 12 ఏళ్ల తర్వాత ఈ టోర్నీని తిరిగి ప్రారంభించాం
- త్వరలో జూనియర్ స్థాయిలోనూ నిర్వహిస్తాం
- ఏడాదిలో కనీసం 6 వేల మ్యాచ్లు ఆడించాలనేది లక్ష్యం
- రూరల్ క్రికెట్పై ఫోకస్.. గ్రామీణ క్రికెటర్లకు పెద్దపీట
- హెచ్సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్ రావు

జయభేరి, హైదరాబాద్ :

పుష్కరకాలంగా నిలిచిపోయిన జోనల్ క్రికెట్ను పునరుద్ధరించడానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం చర్యలు తీసుకుందని హెచ్సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్రావు వెల్లడించారు. శనివారం ఉదయం సికింద్రాబాద్లోని జింఖానా స్టేడియంలో పురుషుల సీనియర్ జోనల్ టోర్నమెంట్లోని సెక్రటరీ ఎలెవన్ వర్సెస్ సికింద్రాబాద్ ఎలెవన్ తొలి మ్యాచ్ను జగన్మోహన్రావు టాస్ వేసి ప్రారంభించారు.

టాస్కు ముందు జగన్మోహన్ రావు ఇరు జట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రావు మాట్లాడుతూ క్రికెటర్లను ఖాళీగా ఉంచకుండా ఏడాది పొడువునా ఏదొక టోర్నమెంట్లో ఆడించాలనేది తమ అభిమతమన్నారు. త్వరలో జూనియర్ లెవల్లో కూడా జోనల్ స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తామని చెప్పారు. ఏడాదికి సుమారు ఆరు వేల మ్యాచ్లు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని, ఇందు కోసం కొత్త మైదానాలను కూడా సిద్ధం చేస్తామని చెప్పారు.

### గ్రామీణ క్రికెటర్లకు అగ్రతాంబులం

హెచ్సీఏ అంటే కేవలం హైదరాబాద్కే పరిమితం కాదు, విశ్వనగరంతో పాటు 33 జిల్లాల్లోనూ క్రికెట్ను సమంతరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జగన్మోహన్రావు చెప్పారు. ఇకపై జిల్లాల్లోనూ క్రికెట్ టోర్నమెంట్లు, శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం హెచ్సీఏ జట్లలో గ్రామీణ క్రికెటర్లకు అగ్రతాంబులం ఇస్తా, అన్ని జట్లలో 50 శాతానికి పైగా రూరల్ క్రికెటర్లకు అవకాశం దక్కేలా చర్యలు తీసుకుంటున్నానని చెప్పారు.

### పూర్వ వైభవం తీసుకొస్తాం..

హెచ్సీఏ కొత్త కార్యవర్గంలో అనుభవజ్ఞులు ఉన్నారని, అలాగే మాజీ క్రికెటర్ల సలహాలు, సూచనలతో సమష్ఠిగా పనిచేసి, దేశంలోనే నెంబర్ వన్ అసోసియేషన్గా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఎం ఎల్ జైసింహా, మహ్మద్ అజరుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి దిగ్గజ క్రికెటర్లు జింఖానాలో ఆడి, ప్రపంచ మేటి క్రికెటర్లుగా ఎదిగిన చరిత్ర మనకుందని, ఆ పునర్వైభావాన్ని తిరిగి తీసుకొస్తామన్నారు. అనంతరం హైదరాబాద్ క్రికెట్ అకాడమీ ఆఫ్ ఎక్స్లెన్స్ సిబ్బందితో కలిసి జింఖానాలో ప్రాక్టీసు నెట్స్ ఏరియా, జిమ్ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రాక్టీసు చేస్తున్న యువ క్రికెటర్లతో జగన్ ముచ్చటించి, సదుపాయాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్సీఏ సీఈఓ సునీల్, హైదరాబాద్ క్రికెట్ అకాడమీ ఆఫ్ ఎక్స్లెన్స్ డైరెక్టర్ విజయ మోహన్, కోచింగ్ సిబ్బంది వివేక్ జై సింహా, బిజు, అభిజీత్, క్యూరేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రాష్ట్రాల్లో ఓటమిపై రివ్యూ

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 9

5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది కాంగ్రెస్. ఛత్తీస్గఢ్, రాజస్థాన్లో అధికారంలో ఉన్నప్పటికీ దాన్ని కాపాడుకోలేకపోయింది. ఛత్తీస్గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్లో బీజేపీ భారీ మెజార్టీ సాధించింది. ఈ ఫలితాలపై హైకమాండ్ రివ్యూ చేసుకుంటోంది. ఇందులో భాగంగానే...ఆయా రాష్ట్రాల పార్టీ ఇన్చార్జ్లతో ప్రత్యేకంగా సమావేశమైంది. ఆ సమయంలోనే వాళ్లపై హైకమాండ్ తీవ్రంగా మండి పడినట్టు సమాచారం. వాళ్ల వల్లే పార్టీ ఓడిపోయిందని విమర్శించినట్టు తెలుస్తోంది. మధ్యప్రదేశ్లో ప్రచార బాధ్యతల్ని మాజీ ముఖ్యమంత్రి కమల్నాథ్తో పాటు దిగ్విజయ్ సింగ్కి అప్పగించింది అధిష్ఠానం. ఛత్తీస్గఢ్లో ముఖ్యమంత్రి భూపేష్ భగేల్కే బాధ్యతలు ఇచ్చింది. అయితే...ఈ బాధ్యతల్ని వాళ్లు సరైన విధంగా నిర్వర్తించలేదని హైకమాండ్ అసహనం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. బీజేపీ ప్రచారాన్ని కౌంటర్ చేసే విధంగా సరైన ప్లాన్తో ముందుకు వెళ్లలేదని మండిపడినట్టు సమాచారం. అంతే కాదు. ముందుగానే ఓటమిని అంగీకరించారని ఆగ్రహం వ్యక్తం చేసింది హైకమాండ్. మధ్యప్రదేశ్లో ఓటమికి బాధ్యత వహిస్తూ కమల్నాథ్ పార్టీ చీఫ్ పదవి నుంచి దిగిపోవాలని ఒత్తిడి పెరుగుతున్నట్టు తెలుస్తోంది. ఆయన కూడా ఆ పదవిలో కొనసాగేందుకు పెద్దగా ఆసక్తి చూపించడం లేదని కొందరు చెబుతున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీ ఆయా రాష్ట్రాల పార్టీ చీఫ్లతో కఠినంగానే మాట్లాడారట. అటు ఛత్తీస్గఢ్లోనూ భూపేష్ లీడర్షిప్పై హైకమాండ్ కాస్త అసహనంగానే ఉంది. గత ఎన్నికల్లో 68 సీట్లు సాధించుకుంది కాంగ్రెస్. ఆ తరవాత ఆ సంఖ్య 71కి చేరుకుంది. కానీ... ఇటీవల జరిగిన ఎన్నికల్లో అది 35 సీట్లకే పరిమితమైంది. 2003లో ఛత్తీస్గఢ్ ఏర్పాటైన తరవాత కాంగ్రెస్కి ఇంత తక్కువ సీట్లు రావడం ఇదే తొలిసారి. మొత్తం మూడు రాష్ట్రాలకు చెందిన 11 మంది కీలక నేతలు హైకమాండ్తో భేటీ అయ్యారు. ఈ 3 రాష్ట్రాల్లోనూ మహిళా అభ్యర్థులు ఎక్కువగా ఓట్లు రాబట్టుకోగలిగారని, లోక్సభ ఎన్నికల్లోనూ ఈ ట్రెండ్ కొనసాగుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రస్తుతానికి పూర్తి స్థాయిలో లోక్సభ ఎన్నికలపై దృష్టి పెట్టాలని హైమాండ్ ఆదేశించింది. ఇదే సమయంలో పార్టీలోని సమస్యల్ని, వెనకబడిపోవడానికి గల కారణాలనీ విశ్లేషించుకుంది. ఛత్తీస్గఢ్ విషయంలోనూ ఎందుకు బెడిసికొట్టిందో రివ్యూ చేసుకుంది. గ్రామాల్లోని ఓట్లన్నీ తమకే పోల్ అవుతాయని ధీమాగా చెప్పింది కాంగ్రెస్. కానీ...అందుకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. పూర్తిగా బీజేపీవైపు మొగ్గారు ఓటర్లు. మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది కాంగ్రెస్. హైకమాండ్తో నిర్వహించిన భేటీలో కొందరు నేతలు EVM ల పనితీరుపైనా అనుమానాలు వ్యక్తం చేశారు. మరి కొన్ని కీలక అంశాలపైనా చర్చ జరిగినప్పటికీ వాటి గురించి బయట పెట్టేందుకు కాంగ్రెస్ నేతలు ఆసక్తి చూపించడం లేదు. అవన్నీ అంతర్గత విషయాలు అని తేల్చి చెబుతున్నారు. లోక్సభ ఎన్నికల్లో ఈ తప్పులు జరగకుండా చూసుకుంటామని అంటున్నారు.

# వాకర్ సాయంతో కేసీఆర్ నడక



జయభేరి, హైదరాబాద్ , డిసెంబర్ 9


తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స శుక్రవారం నిర్వహించారు. దాదాపు మూడు గంటలపాటు కేసీఆర్ కు నిర్వహించిన సర్జరీ సక్సెస్ అయిందని సోమాజిగూడలోని యశోద వైద్యులు శుక్రవారం రాత్రి తెలిపారు. కేసీఆర్ ప్రస్తుతం డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు. గాయం నుంచి కేసీఆర్ క్రమంగా కోలుకుంటున్నారని, త్వరలోనే తమ ముందుకు వస్తారని బీఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కేసీఆర్ సర్జరీ సక్సెస్ అయిన తరువాత శనివారం వైద్యుల సూచనతో వారి పర్యవేక్షణలో కాసేపు నడిచారు. తుంటి ఎముక మార్పిడి అయిన కారణంగా కేసీఆర్ వాకర్ సాయంతో నడిచారు. వైద్యుల పర్యవేక్షణలో హాస్పిటల్ లో కేసీఆర్ వాకర్ సాయంతో నడుస్తున్న వీడియోలు విడుదల చేశారు. ఈ వీడియో, ఫొటోలను బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అవుతున్నాయి. కేసీఆర్ పరిస్థితి చూసి కొందరు ఆశ్చర్యపోతుండగా, తమ అధినేత కోలుకుంటున్నారని మరికొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ పూర్తిగా కోలుకోవడానికి 6 నుంచి 8 వారాల సమయం పడుతుందని డాక్టర్లు వెల్లడించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది. సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ వైద్యులు మాజీ సీఎం కేసీఆర్ కు హిప్ రిప్లేస్మెంట్ (తుంటి ఎముక మార్పిడి) సర్జరీ విజయవంతంగా పూర్తి చేశారు. శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన తుంటి ఎముక మార్పిడి సర్జరీ రాత్రికి పూర్తి కావడం తెలిసిందే. సర్జరీ పూర్తయిన అనంతరం కేసీఆర్ ను ఆపరేషన్ థియేటర్ నుంచి ఐసీయూకి తరలించారు. శుక్రవారం కేసీఆర్ సతీమణి శోభ కుమారుడు కేటీఆర్, కుమార్తె కవిత, హరీష్ రావు, సంతోష్ తదితరులు యశోద హాస్పిటల్ లో ఉండి కేసీఆర్ ఆరోగ్యంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఎర్రవల్లిలోని ఫాంహౌస్ లో గురువారం అర్ధరాత్రి బాత్రూమ్లో కాలు జారిపడిపోయారు. దాంతో కేసీఆర్ నడుము భాగాన ఎడమ కాలికి తుంటి భాగంలో లైట్ క్రాక్ వచ్చినట్టు వైద్యులు గుర్తించారు. చికిత్స కోసం కేసీఆర్ ను హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్కు తరలించారు. పరీక్షించిన వైద్యులు హిప్ బోన్ రీప్లేస్ మెంట్ సర్జరీ చేయాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు దాదాపు 3 గంటలపాటు కేసీఆర్ కు తుంటి ఎముక మార్పిడి సర్జరీ జరిగింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన తర్వాత సీఎం కేసీఆర్ ప్రగతి భవన్ విడిచిపెట్టి ఎర్రవెల్లిలోని తన ఫామ్హౌస్ కు వెళ్లారు. ముందుగా పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కీలక నేతలు ఫాం హౌస్ కు వెళ్లి పార్టీ అధినేత కేసీఆర్ ను కలిశారు. ఆ తరువాత వరుసగా మూడు, నాలుగు రోజులపాటు స్థానిక ప్రజలతో సమావేశం అయ్యారు. సొంత గ్రామం చింతమడక నుంచి సైతం ప్రజలు భారీగా తరలివచ్చి కేసీఆర్ ను కలిసి ఆయనకు మద్దతు తెలిపారు. త్వరలోనే మంచిరోజులు వస్తాయని ప్రజలకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుందని కేసీఆర్ వారికి భరోసా ఇచ్చారు.

# ఎన్టీఆర్ దేవరలో

## బంపర్ ఆఫర్ కొట్టేసిన కన్నడ భామ.!



టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంతో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తారక్ లుక్‌తో పాటు, సైఫ్ అలీఖాన్, జాన్వీకపూర్ లుక్‌లను రిలీజ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. తెలుగు సీరియల్ 'గుప్పెడంత మనసు'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన కన్నడ భామ జ్యోతి రాయ్ 'దేవర' సినిమాలో ఓ కీలక పాత్ర కోసం ఎంపికైనట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు కానీ.. రీసెంట్‌గా జ్యోతిరాయ్ సోషల్ మీడియాలో నెటిజన్లతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు.. దేవర టీజర్‌ను డిసెంబర్ 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. డిసెంబర్ 22న రెండు పాన్ ఇండియా సినిమాలు సలార్, డంకీ విడుదల అవుతున్న విషయం తెలిసిందే. అదేరోజున ఈ సినిమాలతో దేవర టీజర్‌ను థియేటర్స్‌లో విడుదల చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం దేవరకి సాలిడ్ రీచ్ దొరికేసినట్లే. ఓవర్సీస్‌లో డంకీ సినిమాకి, ఇండియాలో సలార్ సినిమాకి సాలిడ్ బజ్ ఉంది కాబట్టి ఈ సినిమాలకి పాటు దేవర టీజర్ అటాచ్ చేస్తే బాగుంటుంది అని మేకర్స్ అలోచిస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## అదో అందమైన కలలాంటి కథ

'ఒక వ్యక్తి రకరకాల వ్యక్తులుగా బతకడం అనేది నటులకు మాత్రమే దక్కే అదృష్టం. పాత్రలోకి వెళ్లాక మనం ఏంటో, ఎవరిమో మర్చిపోయి, కేరక్టర్‌గా మారిపోయి నటించడమే ఉత్తమ నటన. అయితే అలాంటి పాత్రలు అరుదుగా మాత్రమే వస్తాయి. నాకు మాత్రం వెంటవెంటనే వచ్చాయి. అవే సీతారామం, హాయ్ నాన్న' అని చెప్పుకొచ్చింది మృణాళ్‌ఠాకూర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి ఆసక్తికరంగా మాట్లాడింది మృణాళ్. 'కొన్ని కేరక్టర్‌లు సెట్‌నుంచి బయటికి రాగానే మనసులోనుంచి వెళ్లిపోతాయి. కొన్ని మాత్రం వెంటాడతాయి. 'హాయ్ నాన్న'లో చేసిన యష్ణ పాత్ర ఇప్పటికీ వెంటాడుతూనే వుంది. ఆ కథలోనే ఉంది ఆ మ్యాజిక్. అదో అందమైన కలలాంటి కథ. కూతురిగా, ప్రియురాలిగా, భార్యగా, అమ్మగా.. రకరకాల షేడ్స్‌లో కనిపించాను ఈ సినిమాలో. పైగా అంతులేని భావోద్వేగమంతా ఆ పాత్రలోనే ఉంది. అమ్మని కాకపోయినా ఆడదాన్ని కదా.. అందుకే యష్ణ వెంటాడుతూనేవుంది. థాంక్యూ డైరెక్టర్ శౌర్యువ్..' అంటూ భావోద్వేగానికి లోనైంది మృణాళ్.



## ఆ ఫీలింగ్ తెచ్చే ఆనందం మామూలుగా ఉండదు

'తెలుగు సినిమాపై సీత కన్నేశారేంటి? అని ఇటీవల తాప్సీని ఓ తెలుగు అభిమాని అడిగితే – 'నేనేం చెయ్యను. సరైన అవకాశాలు రావడంలేదు. అడపాదడపా వచ్చినా కథలేమో నచ్చట్లేదు. కథలు నచ్చకపోతే సినిమాలు చేయను' అంటూ నిర్మొహమాటంగా సమాధానమిచ్చేసింది తాప్సీ. అన్నీ హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలే చేస్తున్నారు. కమర్షియల్ హీరోలతో మాస్ సినిమాలు చేయరా? అనడిగితే 'దీనికీ అదే నా సమాధానం. అవకాశాలు రావడంలేదు. వస్తే చేయటానికి అభ్యంతరం ఏముంటుంది? కాకపోతే నా వరకు ఆర్టిస్టుగా చిన్న సినిమాలే హాయిగా ఉన్నాయి. మీకు తెలియదనుకుంటా. నా సినిమాలకు తగ్గట్టే నా పారితోషికం కూడా ఉంటుంది. డబ్బు తక్కువ వచ్చినా అలాంటి సినిమాల్లో చేయటం వల్ల ఆత్మ సంతృప్తి ఉంటుంది. ఎందుకంటే అక్కడ అన్నీ నేనే. నా చుట్టూనే కథ తిరుగుతుంది. నాకోసమే ప్రేక్షకులు థియేటర్‌కి వస్తారు. ఈ ఫీలింగ్ తెచ్చే ఆనందం మామూలుగా ఉండదు' అంటూ తన మనసును ఆవిష్కరించింది తాప్సీ.

## వినసొంపుగా కనసొంపుగా ఓ మై బేబీ..

సంక్రాంతి మహేశ్‌కి లక్కీయస్ట్ పండగ. ఒక్కడు, బిజినెస్‌మ్యాన్, సీతమ్మవాకిట్లో సిరిమల్లెచెట్టు, సరిలేరు నీకెవ్వరూ.. ఈ విజయాలన్నీ సంక్రాంతి రిలీజులే. ఇప్పుడు 'గుంటూరుకారం' రాబోతున్నది. సెంటిమెంట్ పరంగా ఇదీ హిట్టేనని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కాస్త ఆలస్యమైనా శ్రద్ధగా సినిమాను చెక్కుతున్నాడు దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. మహేశ్, త్రివిక్రమ్ కలయికలో వచ్చిన అతడు, ఖలేజా సినిమాలు విమర్శకుల ప్రశంసలందుకున్నాయి. ఈ సినిమా వాణిజ్యపరంగా కూడా ఘన విజయం సాధించాలనే కసితో త్రివిక్రమ్ పనిచేస్తున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను నిర్మాతలు నెల క్రితమే మొదలుపెట్టారు. ఇప్పటికే విడుదలైన తొలిపాట అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ నెల 13న మేకర్స్ రెండో పాటను విడుదల చేయనున్నారు. తమన్ సంగీత సారథ్యంలో 'ఓ మై బేబీ..' అంటూసాగే ఈ పాట ఫ్యాన్స్‌కు వినసొంపుగా, కనసొంపుగా ఉంటుందని టాక్. ఈ పాటకు చెందిన ప్రోమోను ఈ నెల 11న సాయంత్రం 4.30 నిమిషాలకు విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ, ఈ పాటకు సంబంధించిన స్టిల్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. మహేశ్‌ని ముద్దుల్లో ముంచెత్తుతున్న శ్రీలీలను ఈ స్టిల్‌లో చూడొచ్చు. పేరుకు తగ్గట్టే మాస్ మెచ్చే విధంగా 'గుంటూరుకారం' ఉండనుందని టాక్. మరి ఈ సినిమా చేసే పండగ హంగామా ఏ స్థాయిలో ఉంటుందో చూడాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com